క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామ శివారులోని శివాలయంలో గురువారం శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తిభావంతో మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు. భక్తితోనే ముక్తి లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో శివభక్తులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయికులు

కొందుర్గు: నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు గురువారం తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ మహేష్‌బాబు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు ఎంతో సంయమనం పాటిస్తూ క్రీడలను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి గెలుపునకు నాందీగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం విజయ ఏపీఎం రామస్వామి, సర్పంచ్ స్వామి, నాయకులు అక్రమ్, పీఈటీలు రామచంద్రుడు, రాణి పాల్గొన్నారు.

కరెంట్‌షాక్‌తో ఇద్దరికి తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడిన అంజలి

కొత్తూరు: విద్యుదాఘాతానికి గురై ఓ మహిళ, బాలిక తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన కొత్తూరు పట్టణంలో గురువారం పెంజర్ల రోడ్డులో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన అంజలి(14), నీతు(28)లు ఉపాధి కోసం గత కొన్ని నెలల క్రితం కొత్తూరుకు వచ్చారు. కాగా, వారు అద్దెకు ఉంటున్న ఇంటి ఆవరణలో ఉన్న ఇనుప రాడ్లను పక్కకు జరిపే క్రమంలో ఓ పైపు సమీపంలోని విద్యుత్ తీగలకు తాకడంతో ఇద్దరు విద్యుదాఘాతానికి గురైయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.

పేదలకు అండగా..



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కొందుర్గు: సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలిచిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురైతే ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే స్తోమత లేని వారు కూడా సీఎం కేసీఆర్ భరోసాతో ప్రస్తుతం కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారని అన్నారు. శ్రీరంగాపూర్‌కు చెందిన బుయ్యని మౌనికకు రూ.25 వేలు, కొందుర్గుకు చెందిన రబియా బేగంకు రూ.20 వేలు, పద్మమ్మకు రూ.18 వేలు, సుజాతకు రూ.22 వేలు, నర్సమ్మకు రూ.13 వేలు, పి.పద్మమ్మకు రూ.16 వేలు, శ్వేతకు రూ.14,500ల చెక్కులను పంపిణీ చేశారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

ఒకరికి గాయాలు

ఇబ్రహీంపట్నం రూరల్: బైక్‌ను కారు ఢీకొకట్టగా విద్యార్థికి గాయలైన సంఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్ఐ లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. మంకు పృథ్వీ సింహా అనే విద్యార్థి ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. బొంగ్లూర్ ఔటర్ రింగ్‌రోడ్డు మొదటి రింగ్ వద్దకు వెళ్లగానే ఓ కారు అతివేగంగా వచ్చి పృథ్వీ సింహా బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో పృథ్వీసింహాకు గాయలయ్యాయి. ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అతడిని తరలించారు.



మొయినాబాద్: వృద్ధురాలికి కళ్లద్దాలు పెడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



నందిగామ: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఊరూరా కంటి వెలుగు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండో విడత 'కంటి వెలుగు' కార్యక్రమం గురువారం ప్రారంభమైంది.. ఈ సందర్భంగా చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని ప్రజలంతా సహకరించి కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. పలు చోట్ల కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు.



కొత్తూరు: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పీటీసీలు



కేశంపేట: కంటి వెలుగులో పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్



కొందుర్గులో..



శంకర్‌పల్లి: వృద్ధురాలికి కంటి అద్దాలు పెడుతున్న చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి



షాబాద్: కంటి వెలుగు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రశాంతిరెడ్డి, ఎంపీడీఓ అనురాధ



మన్‌మర్రిలో ప్రజలకు కంటి వెలుగు పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది



శంకర్‌పల్లి: జనవాడ గ్రామంలో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

నేడు శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

శంకర్‌పల్లి: నేడు శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరుగుతుందని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎల్వర్తి గ్రామానికి చెందిన పాపారావు, వైస్ చైర్మన్‌గా మిర్జాగూడ గ్రామానికి చెందిన కురుమ వెంకటేష్, డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిలు రానున్నారని చెప్పారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బాల్‌రాజ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



బాల్‌రాజ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, స్థానిక నాయకులు

చేవెళ్ల: మండలానికి చెందిన మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నంలు వేర్వేరుగా వారి అనుచరులతో వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య తన అనుచరులతో కలిసిన కాసేపటికే మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం కలిశారు. నియోజకవర్గంలో ఒకే పార్టీలో రెండు వర్గాలుగా ఉన్న వీరు ఇలా పోటాపోటీగా బాల్‌రాజ్‌ను పరామర్శించడం చర్చనీయాంశంగా మారింది.

బీజేపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

బీజేపీ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: బీజేపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండల బీజేపీ నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి, ప్రభారీ శివరాజ్‌లు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రధానమంత్రి మోదీ దేశంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించి బీఆర్‌ఎస్ పార్టీ సభ పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించేందుకే సభను ఏర్పాటు చేసినట్లు ఉందని చెప్పారు. ప్రజలకు సుపరిపాలన అందించడం బీజేపీకే సాధ్యమని అన్నారు. సమావేశంలో నాయకులు అశోక్‌గౌడ్, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, లష్కర్‌నాయక్, శంకర్‌నాయక్, వినోద్ నాయక్, రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



కళ్యాణోత్సవంలో పాల్గొన్న అంజయ్యయాదవ్, నాయకులు

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో గల రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేగూరి రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతిఒక్కరు దైవ చింతనను అలవర్చుకొని భగవన్నామ స్మరణ చేయాలని చెప్పారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. మనం ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మం మనల్ని కాపాడుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కవిత, మాజీ ఎమ్మెల్యే నర్సింలు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంకర్, ఎస్‌ఎస్‌యూబి రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరివెంకట్, శ్రీవర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవిగౌడ్, సింగారం శ్రీనివాస్, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తం రెడ్డి, అనంతం, దినేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

ఎంపీపీ రవీందర్ యాదవ్



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎంపీపీ

కేశంపేట: గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎంపీపీ ఎల్లగనమోని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో అండర్‌డ్రైనేజీ, పాఠశాల మరమ్మతులకు రూ.8లక్షల ప్రొసీడింగ్‌లను గ్రామ సర్పంచ్ నవీన్‌కుమార్‌కు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యా అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. గ్రామాల్లో రోడ్లు, అండర్‌డ్రైనేజీల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. అలాగే, మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన విసన్నగారి కళమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.44వేల చెక్కును ఎంపీపీ రవీందర్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కేశంపేట సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గండ్ర జగదీశ్వర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, మల్లేష్ యాదవ్, అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ విశ్వనాథం, లక్ష్మీనారాయణ, నర్సింలు, వేణుగోపాలచారి, చంద్రశేఖర్, మురళీమోహన్ పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీధర్

షాబాద్: ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు దాతలు ముందుకు రావాలని సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన డాక్టర్ శంకర్‌రావు అన్నారు. గురువారం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు తనవంతుగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని సర్దార్ నగర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ఛత్రపతి శివాజీ భారత దేశ హిందు సామ్రాజ్య నిర్మాణం కోసం పోరాడి సాధించిన వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మర్పల్లి విష్ణు, సురేశ్, ఉమేశ్, గణేశ్ తదితరులున్నారు.

బడ్జెట్‌లో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వండి

పౌర స్పందన వేదిక
జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్



సంతకాల సేకరణలో మాట్లాడుతున్న జనార్దన్

షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో బుధవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ.. నిరుపేదలకు నాణ్యమైన విద్యా, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ప్రైవేట్ సంస్థలపై ఆధారపడి విద్యా, వైద్యానికి అధికంగా డబ్బులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులను మరింత మెరుగు పరచాల్సి ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో విద్యకు పదిశాతం, వైద్యానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటరమణ, నర్సింలు, చంద్రమోహన్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఖమ్మం పంచాయతీలే కనిపించాయా?

- ఎమ్మెల్యే కాలె యాదయ్య అసమర్థత వల్ల నిలిచిన అభివృద్ధి
- కాంగ్రెస్ నాయకుడు సిద్దేశ్వర్



సిద్దేశ్వర్

చేవెళ్ల: సీఎం కేసీఆర్‌కు ఒక్క ఖమ్మం జిల్లాలోనే గ్రామ పంచాయతీలు కనిపించాయా అక్కడే నిధులు ఇస్తే రాష్ట్రంలోని మిగిలిన పంచాయతీల పరిస్థితి ఏమి కావాలని టీపీసీసీ చేవెళ్ల నియోజకవర్గం మెంబర్, రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమొళ్ల సిద్దేశ్వర్ ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ గారడిమాటలు నేర్చిన మహానాయకుడని, ప్రజలకు ఎది చెబితే అది నిజమే అని నమ్మేలా చేస్తాడన్నారు. రాష్ట్రంలో 12,759 గ్రామ పంచాయతీలు ఉంటే కేసీఆర్‌కు కేవలం ఖమ్మం జిల్లాలో ఉన్న పంచాయతీలే కనిపించినట్లుగా ఖమ్మం సభలో ప్రసంగించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీలకు సక్రమంగా నిధులు లేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, అభివృద్ధి పనులకోసం చేసిన అప్పులు తీర్చలేక సర్పంచులు ఇబ్బందులుపడుతున్నారని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇప్పుడు దేశాన్ని ఏలుతానని గొప్పలు చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. పంచాయతీలకు రావాల్సిన రూ.35వేల కోట్ల నిధులను డిజిటల్ కీ ద్వారా కేసీఆర్ మళ్లించుకున్న మాట్లాడే నాథుడే లేరన్నారు. కేంద్రంలోని బీజేపీ ఇచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం కాజేస్తుంటే ఎందుకు రాష్ట్రంలో ఉన్న బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. బీజేపీ, టీఆర్‌ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే అసమర్థత వల్ల నిలిచిన అభివృద్ధి..

ఎమ్మెల్యే కాలె యాదయ్య అసమర్థత వల్లే నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే యాదయ్యపై ఫైరయ్యారు. నియోజకవర్గంలో ఒక్క పేదవాడికైనా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా అన్ని ప్రశ్నించారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ హయాంలో మంజూరైన డిగ్రీ కళాశాలకు నేటికీ సొంత భవనం నిర్మించి అందించలేకపోయారన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు లేవని ఉన్నవి పోయిన పట్టించుకోలేదన్నారు. బస్ డిపోకు స్థల సేకరణ చేసి శంకుస్థాపన చేసిన దానిని అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



విజేత జట్టుకు ట్రోఫిని అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని మినీస్టేడియంలో నిర్వహించిన షాద్‌నగర్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా బూర్గుల స్టార్ లెవెన్, షాద్‌నగర్ రాయల్స్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన షాద్‌నగర్ రాయల్స్ జట్టుకు ట్రోఫితో పాటు రూ.30వేల నగదు, రన్నర్‌గా నిలిచిన స్టార్ లెవెన్ జట్టుకు ట్రోఫితో పాటు రూ.20వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల, వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ కన్వీనర్ మహ్మద్ ఇబ్రహీం, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజుగౌడ్, కబీర్, బెందిబాబు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న పాస్టర్ కిరణ్

ఆమనగల్లు: మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో గురువారం ఇబ్రహీంపట్నం ఆల్ఫా ఒమేగా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్ ఏలైజ, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు సర్పంచ్ భర్త పెత్తనంపై అసహనం

- కంటి వెలుగు కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేసిన పాలకవర్గం సభ్యులు, ఎంపీటీసీలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయం



సర్పంచ్‌భర్త తీరుపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైన వార్డు సభ్యులు, ఎంపీటీసీలు

చేవెళ్ల: గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించి పాలకవర్గం సభ్యులకుగాని, స్థానిక ఎంపీటీసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యహరిస్తూ తమను అవమాన పరుస్తున్నారని ఆలూరు వార్డు సభ్యులు, ఎంపీటీసీలు ఆరోపించారు. గురువారం ఆలూరు గ్రామానికి చెందిన ఇద్దరు ఎంపీటీసీలు నరేందర్‌చారి, యాదమ్మ, ఉప సర్పంచ్ కసిరే వెంకటేశ్, వార్డు సభ్యులంతా కలిసి కంటి వెలుగు కార్యక్రమానికి సమాచారం లేకపోవడంతో కార్యక్రమానికి హాజరు కాలేదు. వీరంతా విలేకర్లతో మాట్లాడుతూ.. సర్పంచ్ విజయలక్ష్మి భర్త నర్సింలు అన్నితానై పెత్తనం చెలాయిస్తున్నాడని ఆరోపించారు. అధికార కార్యక్రమాలు కూడా ఆయనే హాజరవుతున్నారని, తమకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. గ్రామంలో సమస్యలు ఉన్న పట్టించుకోవడం లేదని వార్డుల్లో సమస్యలు ఉన్నాయని ప్రజలు వార్డు సభ్యులుగా మాకు చెబుతుంటే వాటిని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్తే సర్పంచ్‌కు బదులుగా ఆమె భర్త నర్సింలు ముందుకు వచ్చి అన్ని నేను చూసుకుంటాను మీకు ఎలాంటి సంబంధం లేదని దాబాయిస్తున్నాడని ఆరోపించారు. సర్పంచ్ భర్త పెత్తనంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడుతుందని వాపోయారు. కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగలా జరుపుకోవాలని ప్రభుత్వ ఆదేశించినా ఇక్కడ మాత్రం అన్ని తాను ఒక్కడినే చేసుకుంటానని సర్పంచ్ భర్త నర్సింలు వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. సర్పంచ్ విజయలక్ష్మి ఉన్నా లేనట్లుగానే ఉన్నారని ఇలాంటి సర్పంచ్ వల్ల గ్రామంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్థానికంగా ఉన్న ఎంపీటీసీలకు కూడా ఎలాంటి గౌరవం లభించడం లేదన్నారు. ఉప సర్పంచ్ వెంకటేశ్, ఎంపీటీసీలు నరేందర్‌చారి, యాదమ్మలు సర్పంచ్, సర్పంచ్‌భర్త తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాలె యాదయ్య, సర్పంచ్ ఒక్కరే కార్యక్రమంలో ఉన్న ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ఎందుకు రాలేదని అడగకపోవడం శోచనీయమన్నారు. విలువ లేని పదవులు తమకు వద్దని తామంతా రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సర్పంచ్, సర్పంచ్ భర్త తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు.